విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 16, ఆగస్టు 2024

జాతీయ పతాకాన్ని ఎగురవేసి మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల పట్టణం లోని పీఎస్‌సి అండ్ కెవిఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం 78వ భా రత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలలో రోడ్లు భవనాలు, మౌలిక సదుపా యాలు, పెట్టుబడులశాఖ మంత్రి బి.సి. జనా ర్ధన్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావించి రా ష్ట్రీయ సెల్యూట్ చేశారు. జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలతో కలిసి పెరేడ్ మైదానాన్ని పరిశీలిం చి సాయుధ దళాల వందనాన్ని స్వీకరించా రు. అనంతరం వివిధ ప్లాటూన్ల మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడు కల్లో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్‌ఓ.ఎ.పద్మజ, పట్టణానికి చెందిన ప్రముఖులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సదర్భంగా రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టు బడుల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి జిల్లా ప్రజలకు సందేశమిస్తూ ప్రజా సమస్యలకు చక్కటి పరిష్కారం చూపి ప్రజ లకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించ డమే మంచి పాలన అని అన్నారు. రాష్ట్ర పున ర్నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ఎప్పటికప్పుడు లక్ష్యాలు నిర్దేశించుకొని ముం దుకు వెళ్లాలన్నారు. మనమంతా కష్ట పడితే 2047 నాటికి ప్రపంచంలోనే మనం నెంబర్ వన్ గా ఉంటామన్నారు. ఎన్.టి.ఆర్ భరోసా పింఛను పథకం క్రింద జులై నెల రూ.4 వేలు, ఏప్రిల్, మే, జూన్ మాసాల పింఛన్ పెంపు రూ.3 వేలు వెరసి మొత్తం రూ.7 వేలు గత జులై 1 వ తేదిన 2 లక్షల 21 వేల 240 మంది లబ్ధిదారులకు రూ. 150 కోట్లు అందించామన్నారు. ఈ ఆగస్టు మాసంలో 2 లక్షల 19 వేల 863 మంది లబ్ధిదారులకు 92 కోట్ల 88 లక్షల రూపాయలను పంపిణీ చేసామన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల సభ్యులను స్టేజ్ మీదికి పిలిపించి సాంప్రదాయ రీతిలో శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించి పండ్లు, మిఠాయిలు బహుకరించారు. అనంతరం పోలీసు శాఖ వారి వజ్ర, డిఆర్డిఏ, డ్వామా, వ్యవసాయం, స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గనులు భూగర్భ జల శాఖ, పర్యాటక శాఖ, విద్యా, వైద్య ఆరోగ్యం, ఉద్యాన వనం, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లైస్, అగ్నిమాపక తదితర శకటాలను ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నాయి. అలాగే సంబంధిత శాఖలు ప్రదర్శించిన ఎక్సిబిషన్ స్టాళ్లను అతిధులు సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన పాఠశాల విద్యార్థులకు, విద్యాసంస్థలకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు మంత్రి, కలెక్టర్ ప్రశంషా పత్రాలు అందచేశారు.

జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి -ఎన్.రంగనాయుడు పిలుపు

విశాలాంధ్ర-డోన్: ఈనెల 19న డోన్‌లో జరుగు సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావే శాన్ని జయప్రదం చే యాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు అన్నారు.గురువారం డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశము ఆగస్టు 19న ఉదయం 11గంటలకు డోన్ పట్టణంలో జరుగుతుందన్నారు.అలాగే 19వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కార్యవర్గ సమావేశం డోన్ పట్టణంలో జరుగుతుందని వెల్లడించారు.ఈ సమావేశాల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు పాల్గొంటారన్నారు..ఈ సమావేశాలకు చాలా ప్రాధాన్యత ఉంటుందని జిల్లాలో నీటిపారుదల, జిల్లా అభివృద్ధి, జిల్లాలో నెలకొన్న సమస్యలపై సమావేశాలలో కార్యాచరణను రూపొందించుకుని పో రాటాల ద్వారాముందుకు పోయేందు కు దోహదపడుతుందన్నారు.కావున డోన్ పట్టణంలో జరుగు జనరల్ బాడీ సమావేశానికి, కార్యవర్గ సమావేశానికి మండల కార్యదర్శులు, జిల్లా ప్రజా సంఘాల ఆఫిసు బేరర్స్,నియోజకవర్గ,మండల స్థాయి నాయకులు, పార్టీ శాఖ కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, ముఖ్యులు, జనరల్ బాడీ సమావేశానికి సకాలంలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కె.రాధాకృష్ణ, మోట రాముడు,పట్టణకార్యదర్శి బి.నారాయణ మండల సహాయ కార్యదర్శులు వరదరాజులు,హుస్సేన్ పీరా, సమితి సభ్యులు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు దక్కిన పురస్కారాలు

విశాలాంధ్ర-అవుకు: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఉత్తమ పురస్కారాలను అందించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అది రాజ్ సింగ్ రానా తో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖలలోని ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు. అవుకు తాహాసిల్దార్ కార్యా లయంలో డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పోతుల ప్రసాద్ బాబు, ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్, అవుకు మేజర్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశ్విన్ కుమార్ లు ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. ఉత్తమ పురస్కారాలను అందుకున్న వారు మాట్లాడుతూ సిబ్బంది సహాయ సహకారాల వల్లనే ఈ పురస్కారం లభించిందని అన్నారు. ఈ పురస్కారం బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. పురస్కారాలు పొందిన అధికారులకు సహచర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ విద్యుత్ ఏఈగా షాజహాన్

విశాలాంధ్ర-చాగలమర్రి: చాగలమర్రి విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ ఏఈగావిధులు నిర్వహిస్తున్న షాజహాన్ ఉ త్తమ ఏఈ గా ఎంపికయ్యా రు. మండల పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉత్తమ సేవలు అందించి నం దుకుగానూ ఈ అవార్డు లభించింది. ఇందులో భాగంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఏఈ షాజహాన్‌కు పలువు రు నాయకులు, అధికారులు అభినందనలు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా ఉత్తమ పురస్కారం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం నంద్యాలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభా కనబరిచిన వారికి ఉత్తమ పురస్కారాలు లభించాయి.. అందులో భాగంగా ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ ఏవి రమేష్ బాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శబరిష్, సీనియర్ అసిస్టెంట్ జిలాని భాషలకు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ పురస్కార అవార్డులు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డులు అందుకున్న కమిషనర్, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్ లకు పలువురు శు భాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ సేవా పురస్కారము పొందిన ఉమర్

విశాలాంధ్ర-వెలుగోడు : మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అడ్మిస్ట్రేషన్ అధికారిగా పనిచేస్తున్న సయ్యద్ ఉమర్ రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శాంతి కుమారి చేతుల మీదుగా 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పరిపాలన అధికారి అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న ఉమర్ ను వెలుగోడు ఎంపిడిఓ, ఆఫీసు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

ఉత్తమ ఉద్యోగిగా సురేష్ కుమార్‌కు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-మిడుతూరు : ప్రభుత్వ విధుల నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులను గుర్తించి వారి సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగులుగా గుర్తిస్తారు. అందులో భాగంగానే 78వ స్వాతంత్ర్య దినోత్సవమును సందర్భంగా మండల కేంద్రమైన మిడ్తురు మండల పరిషత్తు కార్యాలయంలో పనిచేయుచున్న జి. సురేష్ కుమార్ కి రోడ్లు , భవనాలు,మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సీనియర్ సహాయకులుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎంపీడీవో జీ. నాగ శేషాచల రెడ్డి, ఈ ఓ ఆర్ డి పక్రుద్దీన్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందించారు.

ఆళ్లగడ్డలో రూపాయికే టీ, కాఫీ

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : 78వ స్వాతంత్ర దినో త్సవం సందర్భంగా నా"టీ"స్టాల్ నిర్వాహకులు నాగరాజు తన దేశభక్తిని చాటుకున్నారు. కాఫీ, టీ, హార్లిక్స్, రాగి మార్టు, బెల్లం పాలు, లెమన్ టీ కేవలం కప్పు రూపాయికే విక్రయిస్తున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ 8 ఏళ్లుగా ఆగస్టు 15న (ఒక్కరోజు) విక్రయిస్తున్నానన్నారు. టీ స్టాల్ నాగరాజును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆయనను ప్రశంసించారు.

కాలయ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల : సంజామల మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన సుకన్య కాలే య వ్యాధితో బాధపడు తున్నది. ఈ సమాచారం తెలుసుకున్న జనసేన నియోజకవర్గ కో ఆర్డినేటర్ పత్తి సురేష్ బాబు ఆధ్వర్యంలో సుకన్య కుటుంబ సభ్యులకు గురువారం కోవెలకుంట్ల జనసేన పార్టీ కార్యాలయంలో రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కష్టాలు, ఆపదలలో ఉన్నవారికి సహాయం చేయాలని ఆలోచన జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితోనే అవలంబించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, గురప్ప, కిట్టు,భోధనం ఓబులేసు,విజయ్, పెద్దయ్య, షేక్షావలి, నీలి రమేష్, చెన్నయ్య, శ్రీను, బుజ్జి, చంద్రశేఖర్, రాజు, విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి- స్వాతంత్ర్య వేడుకల్లో వక్తలు

మహనీయుల ఆశయ సాధనలో ముందుకు సాగుదామంటూ పిలుపు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయ సాధనలో మనమంతా ముందుకు సాగాలని పలువురు వక్తలు నేటి యువతరానికి పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతై నా ఉందన్నారు. నాడు స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని వారి త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. మన మం దరం వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు.

అవుకులో..

ఆత్మకూరు టీడీపీ కార్యాలయంలో..

కొలిమిగుండ్లలో..

ప్యాపిలిలో..

మిడుతూరులో...

నంద్యాలలో..

ఆళ్లగడ్డ లో..

రుద్రవరంలో..

రుద్రవరంలో..

ఉయ్యాలవాడలో..

చాగలమర్రిలో..

కార్మికురాలి కుటుంబానికి గ్రామపంచాయతీ చేయూత

విశాలాంధ్ర-వెలుగోడు: మేజర్ గ్రామపంచాయతీ లో పారిశుద్ధ కార్మికురాలుగా విధులను నిర్వ హిస్తూ మృతి చెందిన సరోజమ్మ కూతురు పద్మావతికి గ్రామ పం చాయతీ పార్ట్ టైం ఉద్యోగులు, సర్పంచ్ వేల్పుల జైపాల్ ,ఈవో హరిలీల అందరూ కలిసి తమ వంతు ఆర్థిక సహాయంగా రూ.50 వేల నగ దును అందించారు. అనంతరం జాతీయ జెండాను సర్పంచు జయపాల్ ఆవి ష్కరించారు. ఈసందర్భంగా సర్పంచు జైపాల్ మాట్లాడుతూ తమ సిబ్బం దికి ఎటువంటి కష్టమొచ్చిన, ఇబ్బంది కలిగిన ముందుండి ఆ కుటుంబాలకు ఆర్థి కంగా ఆదుకుంటున్నామన్నారు. కార్మిక నాయకుడు గాదె రామాంజనేయులు మాట్లాడుతూ సర్పంచు తమ కార్మికులకు అండగా ఉండి సహాయ సహకా రాలు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. మండల ఉపాధ్య క్షుడు చికెన్‌బాబు, ఎంపీటీసీ రాజేష్ కుమార్, సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.

ముఖద్వారం దాతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-చాగలమర్రి: చాగలమర్రి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠ శాల ముఖద్వారం సొంత ని ధులతో ఏర్పాటు చేసిన దాత, పూర్వపు విద్యార్థి చక్రం బీడీ షబ్బీర్ ను హెచ్ఎం కోటయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.సుమారు రూ.4 లక్షలతో తన తండ్రి ముల్లా ఖాజామొహిద్దీన్ జ్ఞాపకార్థం పాఠశాలలో ముఖద్వారం ఏర్పాటు చేసిన దాతను శాలువ, పూల మాల,మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమం లో వైస్ ఎంపిపి రఫీ, ఉపాధ్యాయులు శాస్త్రి,మహబూబ్‌భాష,రవీంద్రారెడ్డి,పిడిదాదాపీర్, శంకర్, నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బావిలో శవమై తేలిన యువకుడు



విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : స్థానిక కొత్త పేట మస్జిద్ దగ్గర నివాసముండే అజ్మతుల్లా కుమారుడు వహిద్ భాష మూడు రోజులుగా కనిపించడం లేదని తమ కొడుకుని తన కొ దుకు స్నేహితులైన ఇంతియాజ్ ,వలి,ఇమ్రాన్, విక్రమ్ ప్రభుత్వ కళాశాల నుంచి తీసుకొని పోయి తీవ్రంగా కొట్టారని అప్పటి నుంచి తమ కుమారుడు కనిపించడం లేదని మీరే తమ కుమారుడని ఏదైనా చేసి ఉంటారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తుండగా ఆత్మకూరు పట్టణం సిద్దపల్లె రాస్తా దగ్గర మంచి నీటి బావి లో శవమై తేలిన యువకుడు. మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

విజేతలకు బహుమతుల ప్రధానం

విశాలాంధ్ర-చాగలమర్రి : చాగలమర్రి మండల స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు ఆ సంఘం అధ్యక్షుడు అమీర్‌భాష బహుమతులను గురువారం అందజేసారు.పోరులైన్ క్రికెట్‌లో ప్రథమ బహుమతి మన్సూర్ జట్టు,ద్వితీయ బహుమతి వహాబ్ జట్టు,షెటిల్ బ్యాడ్మింటన్ లో ప్రథమ బహుమతి ఎన్.గౌస్ జట్టు,ద్వితీయ బహుమతి వలి జట్టు,చెస్ పోటీలలో ప్రథమ స్థానంలో ఎన్.గౌస్,ద్వితీయ స్థానంలో ఇమాం,క్యారమ్ పోటీలలో మహమూద్ జట్టు ప్రథమ స్థానంలో,ఎన్ గౌస్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.వీరికి పతకాలు,షీల్డులు,నగదు బహుమతులను అందజేసారు.కార్యక్రమం లో కోశాధికారి సాధక్ వలి,ప్రధాన కార్యదర్శి గౌస్,సహాయ కార్యదర్శి ఎస్ఎంఎం బాష,అధికార ప్రతినిధి గౌస్‌భాష,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 16, ఆగస్టు 2024

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఉద్యమాలు చేపడదాం..!

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పి. రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ఉద్యమాలు చేపడుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం 78వ స్వాతంత్రోత్సవ దినోత్సవ వేడుకలను పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చదువుల రామయ్య భవనంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రోద్యమ పోరాటంలో సీపీఐ పాత్ర గణనీయమన్నారు. కేంద్రంలో మోడీవిధానాలు ప్రమాదకరంగా ఉన్నాయని, మత తత్వ విధానాలు అనుసరిస్తూ కులాల మధ్య, మతాల మధ్య చిచ్చులు పెడుతున్నారని విమర్శించారు. స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమలింగప్ప, మండల కార్యదర్శి రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి కారుమంచి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, తిమ్మయ్య, ప్రజాసంఘాల నాయకులు రంగన్న, అల్తాఫ్, మాదన్న,నజీర్, మాభాష, రవికుమార్ పాల్గొన్నారు.

ఆస్పరి : మండల పరిధిలోని కైరిప్పల గ్రామంలోని



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బి.గిడ్డయ్య

స్వర్గీయ కామ్రేడ్ పుప్పాలదొడ్డి బండమీద వెంకటేశ్వర్లు భవనంలో సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి అధ్యక్షతన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి నేటికీ 78 ఏళ్లు పూర్తయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. భూములన్నీ పెత్తందారుల చేతుల్లోనే ఉన్నాయని, పేద మధ్యతరగతి ప్రజలకు కనీసం ఉండటానికి ఇంటి స్థలాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏపీ రైతు సంఘం, యువజన, విద్యార్థి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆదోని : 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని సీపీఐ సీనియర్ నాయకులు కే లక్ష్మారెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్ బాబు, పట్టణ కార్యదర్శి సుదర్శన్ మండల కార్యదర్శి కల్లు బావిరాజు తదితరులు పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావులు ప్రాణాలు తెగించి దేశానికి స్వాతంత్రం తీసుకువస్తే స్వాతంత్ర ఉద్యమంలో ఏ పాత్ర పోషించని వారు భారత రాజ్యాంగాన్ని మార్పు చేయాలని కుట్రలు చేస్తున్నారని, ఆనాడు బ్రిటిష్ పాలనుకు వ్యతిరేకంగా శాంతియుత ఉద్యమాలు చేసి స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను లెక్కచేయక దేశ స్వాతంత్రం సాధించి నేటికీ 78 సంవత్సరాల అయిందని తెలియజేశారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు అయినప్పటికీ దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని వాటిని అరికట్టాల్సినటువంటి ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఉద్యమకారుల స్ఫూర్తితో నేటి యువత అవినీతి ఆక్రమాలపై పెద్దఎత్తున పోరాటాల్సిన అవసరం ఆసన్నమైనదని కోరారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్, కుమారస్వామి,హర్షద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వైటి భీమేష్ వెంకన్న ఓబి నాగరాజు,షేక్షావలి, ఎల్లప్ప ఏఐవైఎఫ్ నాయకులు పుష్పరాజు రమేష్ మరాటి గారు రవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీయాలి-బి.గిడ్డయ్య

ఆస్పరి : గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని కైరిప్పల గ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వర్గీయ కామ్రేడ్ బండమీది వెంక

విద్యార్థినికి నగదు బహుమతి అందిస్తున్న బి.గిడ్డయ్య

టేశ్వర్లు సేవా సమితి ఆధ్వర్యంలో 2023 లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం వారి తల్లిదండ్రులను శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదివితే ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చని తెలిపారు. కామ్రేడ్ పుప్పాల దొడ్డి బండమీద వెంకటేశ్వర్లు సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం కైరిప్పల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 లో 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి విద్యార్థి ముబీనాకు రూ.3వేలు, రెండవ విద్యార్థి వీణకు రూ.2 వేలు, మూడో విద్యార్థి మహేశ్వరికి వెయ్యి రూపాయల నగదును అందజేసి శాలువాతో సన్మానించారు. వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో "రాజ్యాంగం విలువలు-స్థానికసమస్యలపై పరిపాలన' అనే అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అహ్మద్ బాషా, ఉపాధ్యాయులు, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, బండమీది వెంకటేశ్వర్లు సేవా సమితి సభ్యులు వీరేష్, రమేష్, గోపాల్, మారన్న, శ్రీనివాసులు, కాసిం, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

జిల్లా సీపీఐ కార్యాలయంలోనూ..

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : భారత దేశ 78వ

స్వాతంత్రబిదినోత్సవం సందర్భంగా నగరంలోని సీపీఐ జిల్లాకార్యాలయం సీఆర్ భవన్‌లో జాతీయ పతాకావిష్కరణ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని భారతదేశ నుంచి తరిమికొట్టడంలో సీపీఐ పాత్ర కూడా ఉందన్నారు. నాటి స్వాతంత్ర్య సమరయోధులస్ఫూర్తితో మనందరం ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం సీపీఐ నగర సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.గిడ్డమ్మ పి.శ్రావణి, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, నగర కార్యవర్గ సభ్యులు శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ కార్యాలయం లోనూ: 78వ స్వతంత్ర

దినోత్సవ సందర్భంగా నగరంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.మద్దిలేటి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర సెక్రెటరీ చంద్రశేఖర్ ,ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ,హోటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పురుషోత్తం, రామాంజనేయులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి నల్లన్న ,కృష్ణ, హమాలీ వర్కర్స్ యూనియన్ హనుమంతు, హనుమన్న మరియు సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెద్దకడబూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో, ఆదర్శ పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మండల కేంద్రమైన పెద్దకడబూరులో సీపీఐ కార్యాలయంలో సీపీఐ సీనియర్ కుమ్మరి చంద్ర, బీసీ హాస్టల్ నందు టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, బాబు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీవిద్య, తాహశీల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తహసీల్దార్ మహేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సామ్రాజ్, సచివాలయంలో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, సొసైటీ నందు సిబ్బంది నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసి, ప్రాణాలు అర్పించి బ్రిటిష్ పరిపాలనను తరిమికొట్టిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. అప్పటి నుండి ఇప్పటి వరకు పేదలకు అండగా నిలబడి పేదల కష్టం తీర్చిన పార్టీ సిపిఐ అన్నారు. ఇప్పుడున్న పార్టీలు తన స్వార్థం కోసం ఆలోచిస్తాయే తప్పా ఏ ఒక్కటి కూడా పేద ప్రజలకు మంచి చేసింది లేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు. అనంతరం మండల పరిధిలోని కల్లుకుంటలో శాఖ సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్య, ఉపాధి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తిక్కన్న, భీమన్న, నరసప్ప, నాగరాజు, సుభాన్, రంగన్న, లక్ష్మన్న, నరసమ్మ, భీమక్క రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలోనూ..

విశాలాంధ్ర- ఆలూరు : మండలం కేంద్రంలో ప్రెస్ క్లబ్ నందు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించి, ఎక్స్ ఆర్మీ రంగాస్వామితో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు నన్ను ముఖ్య అతిథిగా పిలవడం నాకు స్వతంత్ర దినోత్సవ సందర్భంగా చాలా సంతోషం అని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ నరసింహులు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 78వ దినోత్సవాన్ని ప్రెస్‌క్లబ్లో ఇంత ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు అని తెలియజేశారు. అనంతరం సీనియర్ పాత్రికేయులకు అధ్యక్ష కార్యదర్శులు మరియు పత్రిక విలేకరులు వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వరూప్ కుమార్, రాజేష్, రామ్మోహన్, రంగస్వామి, చిన్న, సాయి, వివిధ పత్రిక విలేకరులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నతగా చదవాలి..ఎస్టీయూ

విశాలాంధ్ర-ఆలూరు: ప్రతి విద్యార్థి ఉన్నతగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఎస్టీయూ నాయకులు నాగరాజు, తిమ్మప్ప, ఈరన్న సంయుక్తంగా తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా వందనం

చేశారు. అనంతరం ఆదర్శ పాఠశాలల్లో గత సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సీల్డ్, మేమంటు, ఇతర పరికరాలను బహుమతిగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, సూర్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాలు ఇవ్వాలని మంత్రి టీజీకి సీపీఐ నేతల వినతి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : నగరంలో నివసిస్తున్న పేదలకు నివాస స్థలం పట్టాలు ఇవ్వాలని సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో గురువారం భారీ పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కె. జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, బిసన్న,నల్లన్న నగర నాయకులు మల్లికార్జున తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ 10 నెలల క్రితం ఇంటి స్థలం లేని నిరుపేదలకు సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో బితాంద్రపాడు దగ్గరలోని ప్రభుత్వస్థలంలో భూ పోరాటం చేసి ఒక్కొక్కరికి సెంటున్నర ప్రకారం పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వారంతా స్థలంలేని నిరుపేదలే. తక్షణమే ఆస్థలాల్లో నివాసం ఉంటున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలన్నారు.అక్కడ నివసించేందుకు విద్యుత్తు,నీరు, రోడ్ల సౌకర్యం కల్పించాలని మంత్రికి విన్నవించడం జరిగింది.గతప్రభుత్వం నిర్మించిన టిట్కో గృహాలు, ఇందిరమ్మ గృహాలు గాని జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణ చేపట్టకపోవడంతో కర్నూలు నగరంలోని పేదలు ఇంటిఅద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ఇంటిస్థలాలు పంపిణీ చేసిన వాటికి పట్టాలు మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రికి వివరించమని తెలిపారు. మంత్రిమాట్లాడుతూ స్థానిక ఎమ్మార్వోతో మాట్లాడి పేదలందరికీ న్యాయం జరిగేటట్లు చూస్తానని, పట్టాలిచ్చే విధంగా కృషి చేస్తానని సీపీఐ నాయకులకు మంత్రి టీజీ హామీనిచ్చారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకోవాలి

మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: విద్యార్థులు విద్యతోపాటు క్రమ శిక్షణ అలవర్చుకుంటే చదువులో రాణించడంతో పాటు, భవిష్యత్తులో దేశానికి సమర్థ వంతమైన నాయకత్వాన్ని అందించడానికి వీలవుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. గురువారం ఏ క్యాంపు మాంటిసోరి స్కూలు నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు, దేశ భక్తిని కూడా అలవర్చుకుని దేశ సంస్కృతిని, సంప్ర దాయాలను కాపాడుకుంటూ.. నిత్యంమనకు స్వాతంత్రాన్ని అందించిన మహ నీయులను స్మరించుకోవాలన్నారు. భారతదేశానికి స్వాతంత్రం తేవడానికి ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని, దానిని రాబోయే తరాలు కూడా గుర్తుంచుకునే విధంగా ఉండాలన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి, సుభాష్ చంద్ర బోస్ వంటి వారు బ్రిటిషర్ల దురాగతాలను ఎదుర్కొనేందుకు తమదైన శైలిలో సైన్యాలను ఏర్పాటు చేసుకుని స్వాతంత్ర ఉద్యమం చేశారని టీజీ వెంకటేష్ కొనియాడారు. నాటి స్వాతంత్ర పోరాట వీరులను స్ఫూర్తిగా తీసుకొని నేటి బాలలు కూడా భవిష్యత్తులో దేశ సమగ్రతకు భంగం కలిగించే కుట్రలను తిప్పికొడుతూ సమర్థవంతమైన నాయకత్వాన్ని దేశానికి అందించాలని ఆయన కోరారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మాంటిసోరి విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యాసంస్థల యాజమాన్యం రాజశేఖర్, కృష్ణమోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి-టీ.జీ.భరత్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరిశ్రమలు, ఫుడ్‌ప్రాసెసింగ్, వాణిజ్యశాఖ మంత్రి టి.జి.భరత్ గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంత్రిటి.జి.భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ గావించారు.అనంతరం మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ లతో కలిసి కవాతు వాహనం నుండి సాయుధ దళ పరిశీలన చేశారు. ఏఆర్, సివిల్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, హెూమ్‌గార్డ్స్, ఫైర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టి, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు మంత్రి వర్యులు టి.జి.భరత్ సందేశాన్ని చదివి వినిపించారు.అనంతరం ప్రభుత్వానికి మెరుగైన సేవలదించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను మంత్రి వర్యులు అందచేశారు.వేడుకల్లో ఎమ్మెల్సీ మధుసూదన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష , కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఎస్పీ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ బి. నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలు, విద్యార్థులు, ప్రజలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

విశాలాంధ్ర-కర్నూలుసిటీ: నియోజకవర్గ వ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కర్నూలు మండలంతో పాటు నగరపాలక సంస్థలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పెరేడ్ గ్రౌండ్‌లో మంత్రి టిజీ భరత్, పంచలింగాలలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, గణేష్ నగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మేయర్ బివై రామయ్య, నారాయణ పాఠశాలలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నగరపాలక కార్యాలయంలో కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, విద్యుత్ భవనంలో ఎస్ఈ ఎం.ఉమాపతి, వీస్ ఇంటర్నేషనల్ స్కూల్లో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కేంద్రీయ విద్యాలయలో గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ నిపుణులు డా. శంకర్ శర్మ, గ్రామపంచాయతీలో ఆయా గ్రామ సర్పంచులు జెండాను ఎగురవేశారు.

నారాయణ పాఠశాలలో: కర్నూలులోని యెల్కూరు

బంగ్లా నారాయణ పాఠశాలలో విద్యార్థులతో కలిసి పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత, నారా యణ గ్రూప్‌ఆఫ్‌స్కూల్స్ ఏ.జి.యం. రమేష్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు నాగార్జునరెడ్డిలు పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ భావిభారత పౌరులైన విద్యార్థులు దుర్వ్యసనాలకు లోను కాకుండా మట్టిలో మాణిక్యాలుగా తయారు కావాలని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఐఐటియన్లుగా, వైద్యులుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా ఇలా ఏ రంగంలో చూసినా అధిక సీట్లుపొంది, స్థిరపడిన వారిలో నారాయణ విద్యాసంస్థల నుంచి వెళ్ళిన వారేనని కొని యాడారు.ఏ.జి.యం. రమేష్ కుమార్ మాట్లాడుతూ దేశం సంతోషంగా ఉండడానికి కారణమైన దేశ నాయకుల త్యాగఫలాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైనిక వందనం, పిరమిడ్స్, డంబెల్ ఆర్ట్స్ విన్యాసాలతో పాటు, ప్రసంగాలు, దేశభక్తి గీతాలాపనలు ఆద్యంతంచూపరులను కట్టిపడేశాయి.

నగరపాలక కార్యాలయంలో: దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో చేసిన పోరాటాలు, అమరవీరుల త్యాగాలకు ప్రతిఫలంగానే ఈ స్వాతంత్ర్య ఫలాలు లభించాయని నగర మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్‌లు అన్నారు.

గురువారం నగరపాలక కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేసి, వేదికపై ప్రసంగించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు, సిబ్బంది చేత కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభా కనబర్చిన ఉద్యోగులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈలు షాకీర్, శేషసాయి, డిసిపి సంధ్య, మేనేజర్ చిన్న రాముడు, ఆర్ఓ జునైద్, ఇశ్రాయేలు, సెక్రటరీ నాగరాజు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రవీంద్ర విద్యాసంస్థల్లో : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రవీంద్ర

బాలికల పాఠశాలలో రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య ,రవీంద్ర ఐసి పాఠశాలలో అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్, రవీంద్ర విద్యానికేతన్ ప్రైమరీ విభాగంలో వైస్ చైర్మన్ జి. వంశీధర్, హైస్కూల్ లో ప్రొఫెసర్ జి. శశికుమార్ , రిడ్జ్ స్కూల్లో సీఈవో గోపీనాథ్, డీన్ రాజేంద్రన్ , రవీంద్ర గ్లోబల్ స్కూల్లో రవీంద్ర ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉషశ్రీ , జి పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సి. శ్రీనివాస రావు , రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కేఈ. శ్రీనివాసమూర్తి , శ్రీకృష్ణ జూనియర్ కళాశాలలో హెచ్ ఓ డి జయలక్ష్మి , డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ జ్యోతి పతాకావిష్కరణ గావించారు. పతాకావిష్కరణ అనంతరం జి. పుల్లయ్య మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగ ఫలితంగా నేడు మనం ఈ స్వేచ్ఛాయుత భారతావనిలో జీవిస్తున్నామని చెప్పారు.వారు ఇచ్చిన స్వేచ్ఛను వృధా కాకుండా కాపాడి భారతదేశాన్ని అన్ని రంగాలలో అగ్రభాగాన నిలపాల్సిన ప్రధాన బాధ్యత విద్యార్థులదేనన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

కేశవరెడ్డిలోనూ..

నగరంలోని అన్ని కేశవరెడ్డి పాఠశాలల్లో మంగళవారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అందులో

భాగంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యన్.కేశవరెడ్డి స్వాతంత్ర సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలంకరణ చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జాతీయ నాయకుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు, చిరునాటికలు, పిరమిడ్ల ప్రదర్శన, ఆటల , పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయనడంలో అతిశయోక్తి లేదు. మనం ఈనాడు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు కారణం ఎందరో వీరులు తమ మాన, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారానే లభించిందన్నారు. తెల్ల దొరల పాలన నుండి లిభరతమాతనులి బానిస సంకెళ్ల నుంచి విముక్తి గావించి, దేశానికి స్వతంత్రాన్ని అందించిన ఎందరో మహావీరులకు ఈ సందర్భంగా జోహార్లు తెలిపారు.ఇలాంటి వీరులను ఆదర్శంగా తీసుకుని ప్రజలందరూ తమ తమ బాధ్యతలను నిర్వహిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఇలాంటి జాతీయ భావాలతో పాటు దేశభక్తిని తెలిపే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులలో దేశభక్తిని నింపడంలో తమ పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోని ఎన్టీయే కూటమిలో ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆదోని : ఆదోని ఎన్టీయే కూటమిలో లో లోపల జరుగుతున్న అసమ్మత్తి ఒక్కసారిగా బట్టబయిలైందని చెప్పవచ్చు. స్వాతంత్ర్యదినోత్సవం రోజున టీడీపీ నూతన కార్యాలయంలో ప్రారంభంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు కూటమి ఎమ్మెల్యే పార్థసారధిపై అసమ్మతిజ్వాలలు బహిర్గతం చేశారు.

టీడీపీ అధికారంలో ఉన్నట్లా...లేనట్లా

మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మీనాక్షినాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదోనిలో అధికారంలో వున్నట్టా లేనట్టా, ఎమ్మెల్యేకు టీడీపీ నాయకులు గాని, కార్యకర్తలు గాని కనబడడం లేదా అంటూ ప్రశ్నించారు. నాకు ఎమ్మెల్యే టిక్కెట్ రాకపోయిన పార్టీ అధినాయకుడి మాటకు కట్టుబడి కష్టపడి ఆదోనిలో బీజేపీ కూటమి ఎమ్మెల్యేను గెలుపించుకున్నామని, సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం రూ.87 కోట్లు మంజూరు చేసిందని అసెంబ్లీ సాక్షిగా అవాస్తవాలు మాట్లాడారని విమర్శించారు. ఆదోనిలో టీడీపీ కార్యకర్తలను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, ఎమ్మెల్యే పద్దతి మార్చుకొని కూటమి నాయకులు కూర్చోని మాట్లాడుకున్నట్లు మా కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వైకాపా నుండి ఆదోనిలో చేరుతున్నారని, వైకాపా మాజీ ఎమ్మెల్యే, నాయకులు ఎవ్వరూ కూడ ఏమి మాట్లాడడం లేదని, బీజేపీ ఎమ్మెల్యే మధ్య వైకాపా నాయకుల మధ్య ఎలాంటి ఒప్పందం జరిగిందే ప్రజలు గమనిస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఒంటెద్దు పోకడలతోనే టీడీపీ కార్యకర్తలకు అన్యాయం-

ఎమ్మెల్యే పార్థసారధి

మాజీ ఎమ్మెల్యే మాటలకు స్పందించిన ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ కూటమికి కట్టుబడే టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తల కోసం పని చేస్తున్నా. టీడీపీలో నాయకులు 5 గ్రూపులుగా విడిపోయి నా గెలుపు కోసం పని చేసిన కార్యకర్తలందరిని కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై వుందని, అయితే మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఒంటెద్దు పోకడతలతోనే మొత్తం మా వర్గానికి చెందిన కార్యకర్తలకే ఇవ్వాలని అనడం సమంజసం కాదని అన్నారు. జనసేన, బీజేపీలో ఎలాంటి వర్గాలు లేవు, టీడీపీలో వర్గాలుగా విడిపోయిన నాయకులను, కార్యకర్తలను దృష్టిలో పెట్టుకొని వారందరికి న్యాయం చేస్తున్నాం. వైకాపా నుండి బీజేపీలోకి వస్తున్న నాయకులను బీజేపీలో చేర్చుకుంటున్నాము మా పార్టీ అభివృద్ధి కోసం. టీడీపీలో వున్న ఐదు వర్గాలలో మాకు నాలుగు వర్గాలతో నాకు సమస్యల లేదని, మాజీ ఎమ్మెల్యే వర్గంతోనే మాకే మొత్తం కావాలని చెప్పి ఆయనే టీడీపీ కార్యకర్తలకు ఆయనే అన్యాయం చేశారని ఆరోపించారు. కూటమికి కట్టుబడి వున్నాము కాబట్టే అందరం కూర్చోని టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలకు ఏమి చేయాలో మాట్లాడి లీస్ట్ తయారు చేయడం జరిగిందని, అందులో 70శాతం టీడీపీ కార్యకర్తలకే న్యాయం చేశామని తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 16, ఆగస్టు 2024

పోలీసు కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కర్నూలు క్రైం: కర్నూలు రేంజ్‌డిఐజి క్యాంపు కార్యాలయంలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కర్నూలు రేంజ్ డిఐజి డా.ప్రవీణ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందచేశారు.ఎస్పీ క్యాంపు కార్యాలయం లోనూ ఎస్పీ బిందుమాధవ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందచేశారు.

ఉరుకుందకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-కౌతాళం: శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా రెండవ గురువారం ఉరుకుంద పుణ్యక్షేత్రానికి భక్తులు పోటెత్తారు. బుధవారం సాయంత్రమే వేలాదిగా భక్తులు ఉరుకుందకు తరలివచ్చారు .కౌతాళం, ఆదోని, కోసిగి, హాల్వి రహదారులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఇసుక వేస్తే రాలనంత భక్తజనం కొలిచే వారికి కొంగుబంగారం లా వారి మొక్కుబడులను తీర్చుకున్నారు .ఆరు బయట పిండి వంటలను చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించారు .గురువారం తెల్లవారుజామున నుండే దర్శనానికి ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిషనర్ గురు ప్రసాద్ తెలిపారు .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది వాలంటరీస్ ప్రతి ఒక్కరూ భక్తుల సౌకర్యాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు .భక్తులకు రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు ఎమ్మిగనూర్ ,ఆదోని, కర్ణాటకలోని సిరుగుప్ప, రాయచూర్, ప్రాంతాల నుండి బస్సులను వదిలారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిఘా నేత్రాల వలయంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

దశమి ఉత్సవాల్లో అపశ్రుతి...

బాణాసంచ పేలి 17 మందికి గాయాలు

విశాలాంధ్ర-ఆస్పరి : మండల పరిధిలోనే తంగరడోన గ్రామంలో చింతల ముని, నల్లారెడ్డి స్వాముల వారి దశమి ఉత్సవాల్లో గురువారం ఆపశృతి చోటు చేసుకుంది. తెల్లవారుజామున చింతల మునిస్వామి దేవాలయం దగ్గర స్వామివారి అశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరించి నల్లారెడ్డి స్వామి దేవాలయానికి ఊరేగింపుగా తీసుకెళుతున్న సందర్భంలో అశ్వం ముందు పూల బాణాలు, అవుట్లు కాల్చడం ప్రతి ఏడాది ఆనవాయితీ గా వస్తుంది. అయితే ఈ సంవత్సరం కూడా అశ్వము ముందు పూలు బాణాలు కాల్చుతున్న సందర్భంలో ఆలయంలోనే మండపం దగ్గర ఉంచిన బాణసంచా నిల్వపై పూలు బాణాల నిప్పరవులు పడటంతో ఒక్కసారిగా పేరిపోయి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో వివిధ గ్రామాలు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కురువ లింగమయ్య, బడెప్ప, పుష్పావతి, రంజిత్, ఆపుల్, మంజునాథ్, పద్మ, చంద్ర, శ్రీనివాసులు, ఉరుకుంద రెడ్డి, ఈరన్న, సరోజమ్మ, పెద్ద ఈరన్న, గోవిందమ్మ, తేజస్విని, కుంతీదేవి, మునెప్ప లు 17 మంది గాయల పాలయ్యారు. సీఐ మస్తాన్ వలి, తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆదోనికి చేరుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ పరామర్శలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం-ఎమ్మెల్యే విరుపాక్షి

విశాలాంధ్ర-చిప్పగిరి: నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. మండల కేంద్రమైన చిప్పగిరి. గ్రామ సచివాలయంలో సర్పంచ్ దాసరి గోవిందరాజులు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి కొండయ్య, చిప్పగిరి ఎంపీటీసీ సభ్యులు రజిని, పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్, మండల వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య, నాయకులు బుసినే శ్రీరాములు, టి డి పి నాయకులు జనార్ధన్ ,గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బనగానపల్లె: మండలంలోని అన్ని గ్రామాల్లో, మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ ఆవరణంలో కోర్టు ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అదేవిధంగా మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ తులసి రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

శ్రావణలక్ష్మి', ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియం

విశాలాంధ్ర-కర్నూలు: ఆరంభం నుంచే అంతులేని వినోదం అందించడమే లక్ష్యంగా రియాలిటీ షోలు, సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోన్న ఛానల్ జీ తెలుగు. ప్రేక్షకులకు మరింత వినోదం అందించేందుకు నేరుగా తమ అభిమాన బుల్లితెర నటీనటులను కలిసే అవకాశం అందిస్తూ ఆదోనిలో ఆగస్ట్ 10 శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించింది. శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్ట్ 18, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది. అంతేకాదు! వారం వారం సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధమైంది. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే! జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది.

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కర్నూలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మిన్నంటాయి. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానీయుల ఆశయ సాధనలో మనమంతా ముందుకు సాగాలని పలువురు వక్తలు నేటి యువతరానికి పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానీయుల త్యాగాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నాడు స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టారని వారి త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. మన మం దరం వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధనకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.

పాములపాడులో..

కోవెలకుంట్లలో..

గడివేములలో..

ఆళ్లగడ్డలో..

హొళగుందలో..

కౌతాళంలో..

గోనెగండ్లలో..

చిప్పగిరిలో..

వందవరంలో..

దేవనకొండలో..

న్యాయవాదికి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, ఏపీపీ ఆసిఫ్ అలీఖాన్ మంత్రి జనార్ధన్ రెడ్డి నుంచి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఆసిఫ్ అలీఖాన్ ఆత్మకూరు సబ్ జూనియర్ సివిల్ కోర్టు నందు న్యాయవాదిగా ఏపీపీగా పనిచేస్తున్నారు. ఈయన చేసిన సేవలను, నిబద్ధతను గుర్తించి ఈ సేవా పురస్కారాన్ని ఇవ్వడం జరిగింది.

ఉత్తమ సేవ ప్రశంస పత్రాలు అందుకున్న ఎస్ఐ, కానిస్టేబుల్

విశాలాంధ్ర-గడివేముల: 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కార్యాలయం నందు మండల అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు.గడివేముల మండల ఎస్ఐ బిటీ వెంకటసుబ్బయ్య, కానిస్టేబుల్ చెన్నయ్య కు మంత్రి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పి అది రాజ్ సింగ్ రాణా పలువురు అధికారులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా గాయత్రి మాత గ్రామోత్సవం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : స్థానిక గాయత్రి మాత ఆలయంలో శ్రావణ శుద్ధ దశమి సందర్భంగా అమ్మవారికి ఉదయం అభిషేకం మరియు విశేష పూజలు జరిగాయి. సాయంత్రం గాయత్రి మాత ఆలయం నుండి టిబి రోడ్డు మీదుగా పాత బస్టాండు, పడకండ్ల వకుళ నది వరకు అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. ఊరేగింపు వెంట నల్లగట్ల వారి కోలాట కార్యక్రమం అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ నాయకులు కృష్ణమూర్తి, నాగమోహన్రావు, దక్షిణామూర్తి ప్రసాదరావు, సుబ్బారావు, శ్రీనివాసరావు, వ్యాసు, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరులో ఘనంగా క్రాంతి వీర సంగోలి రాయన్న జయంతి..

విశాలాంధ్ర-ఆలూరు : క్రాంతి వీరసంగోలి రాయన్న ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆలూరు తాలూకా మదాసి,మదారి కురువ కన్వీనర్ కోడికే రాజు, ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య వీరు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు క్రాంతి వీర సంగోలి రాయన్న నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ మోహన్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని కిత్తూరు సామ్రాజ్యాన్ని కి సైన్య అధ్యక్షుడుగా ఉండి తెల్ల దొరల భరతం పట్టిన వీరుడు సంఘోలి రాయన్న అని తెలిపారు బ్రిటిషర్లకు వ్యతిరేకంగా స్వతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన సంగోలి రాయన్న ను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘోలి రాయన్న తాలూకా అధ్యక్షుడు పరసల ఉమేష్ తాలూకా నాయకుడు మంజునాథ్ గౌడ్, గోబీ బసవరాజ్, మదాసి కురువ సంఘం నాయకులు తాలూకా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.